హైద్రాబాద్ పై

శ్రీ సుఖర్య

(బుఱ్ఱకథ)



జై హింద్

పోలీసు చర్యలు

బుఱ్ఱకథ

గ్రంథకర్త:

అడ్లూరి అయోధ్యరామకవి



ప్రకాశకులు:

కొండా వీరయ్య

పుస్తకముల వ్యాపారము

మహాకాళి వీధి, సికింద్రాబాద్.

1948

వెల 0-4-0

జై హింద్

పోలీసుచర్యాలు

బుఱ్ఱకథ

శ్రీ జయ వీర భారతికే జయముదిగ్విజయము
నైజాంభూమిని నడిచినగాథను చెప్పెదము వినుడీ
జయముజయము మన భారతమాతకు జయముదిగ్విజయము
జయముజయము మన స్టేటుకాంగ్రెసుకె జయముదిగ్విజయము
జయముజయము మన పండిత్ జీకే జయముదిగ్విజయము
జయముజయము మన సర్దార్ జీకే జయముదిగ్విజయము
జయముజయము మన స్వామీజీకి జయముదిగ్విజయము

1. వం:—ప్రతి కథకు ఇంతే ఇక కొలువు చాలింది కథ మొదలుపెట్టు వీరంతా ఎక్కువసేపుండలేరు అనవసర కాలయాపనతో.

2. వం:—నాంది ముగిసైంది. నీవుంటే ఏ కథ కొనసాగింది బాగా గప్‌చుప్‌న వినాలి.

కథకుడు:—

భారతదేశము సర్వస్వతంత్రత బడయుటకొరకయ్యా
పోరాటమ్ములు ఎన్నోచేసిన ఫలితమ్ముగానూ
పండితనెహ్రూ పరిపాలనకీ భారతదేశమునూ

వప్పచెప్పుచు ఇంగ్లీషోరు నిష్క్రమించినారూ
పండితునకు మన సర్దారుపటేల్ సాయకుడయ్యాకు
ఐతే తెల్లలు భారతభూమిని ముక్కలె చేశారో
పాకిస్తానని హిందూస్తానాని రెంటితో పోసిరా
సంస్థానాలను చిన్నముక్కలీ రెంటిలో బెట్టారు
ఐనామన సర్దారుపటేల్ కృషి ఫలవంతంబయ్యే
భారతభూమిని గలసంస్థానాల్ బుద్ధితెచ్చుకోనెరా
కాశ్మీరొక్కటి నైజామొక్కటి మిగిలిపోయెనండీ.

ఐతే ఇందులో కిటుకేముందంటే ఈ సంస్థానాలు ఏ యూనియన్‌లోనైనా చేరవచ్చును లేదా స్వతంత్రంగా ఉండొచ్చునని బ్రిటిష్‌వారనడంవల్ల అలా చేశారు. మిగతా సంస్థానాలన్ని యూనియన్‌లో చేరిపోగా మిగిలిన ఈ రెంటిలోనూ?

కాశ్మీరముపై పాకిస్తానీల్ తందానో తానతందాన
దుండగీండ్రనే ప్రోత్సహించిరి ,,
కాశ్మీర్ ముట్టడి కుపక్రమించిరి ,,
శ్రీనగరమునకు ముప్పై ఫర్లాంగుల్ ,,
చేరవచ్చెడి విధమునుజూచి ,,
కాశ్మీరురాజూ భారతసర్కారున్ ,,
ప్రార్థనచేసెను బహువిధములగానోయి
తందానో ఓ దేవనందనాన.

1. వం:—రాజు ప్రార్థనచేయంగానే మనవారు పెట్టుబడిదారీ ప్రభుత్వంవలె లొంగిపోయారా?

2. వం:—కామురా! అదివరకు ప్రజాప్రభుత్వ స్థాపనకై బందిఖానాలోఉన్న షేక్అబ్దుల్లాను విడిపించి ఆయన ఎలాచెబితే అలా చేస్తామన్నారురా! నీవిలా ప్రశ్నిస్తా మన భారతప్రభుత్వాన్ని పెట్టుబడిదారీ అన్నావంటే కమ్యూనిష్టువని అప్పగిస్తాముసుమీ జాగ్రత్త! గడియ కొకరంగు మార్చేకు...

కథకుడు:—

అప్పుడు షేఖబ్దుల్లాగారిని విడుదలనే చేసీ
తాత్కాలికముగ భారతసర్కారుతో సంబంధమ్మా
పెట్టుకొనెరా ప్రజామండలి కప్పగించిసర్వం
నాటినుండియు మన సేనలు అల పోరాడుతున్నాయి.

కాశ్మీర్ సమస్య ఇటులా సై
పరిష్కరింపగ బడియెరా సై
నైజామే మిగిలిపోయెరా సై
సర్దారు నయమునబల్కెరా సై
ఐనను నైజాము లొంగడే
అన్యాయంబును విడువడే
భళానోయిభాయి,

అందుకు తోడు,

ఒక్క ప్రణాళిక నిచ్చెరా సై
ఇత్తెహాదుల్ముసల్మీనురా సై
ఎన్నెయో ఆశలు జూపెరా సై
అన్నింట నవ్వాబునమ్మెరా సై

కాలగతి దలపోయుకా
విరప్రీగరా మందుడై.

అంతకు క్రితమే,

ఎన్నోరీతుల బోధసేసినా వినకట్టీప్రభుకూ
విప్లవమంటే ఏమిటో తెల్పగ స్టేటుకాంగ్రెసపుడూ
నడుముగట్టెరా దేశమ్మునకొక పిలుపునివ్వగా చే
కోర్టులనుండీ లాయర్లందరు వృత్తి వదిలినారూ
విద్యార్థులుబడి కేగకచదువుల్ మానివేసినారూ
ప్రతిఇంటీపై భారతజెండా రెపరెపలాడిందీ
ఆ ఝండాలను ఎగరవేయగా నైజాంసర్కారూ
దాదాపిరువది వేలమందినే జైలునబెట్టారూ.

1. వం:—ఈలోపుగా ఈ ఇత్తెహాదుల్ముసల్మీన్ ఏం చేసిందిరా ?

లక్షులభారత యూనియను ముస్లింలను రప్పించీ
రజాకారులనుపేరున ఉద్యమ మొక్కటినిర్మించే
తమకు సలామనువారినె హిందూమంత్రులనుజేసీ
మిగతామంత్రుల తమఅనుచరులనె స్థానములిప్పించే.

1. వం:— ఐతే ఇంకేముంది ? ప్రభుత్వం వారిదే ఐంది. ఏదిష్టమొస్తే అదే చేశారనుకుంటాను విచ్చలవిడిగా.

కథ:—ఔను. బయటినుండి కొందర్ని ధనాశలు చూపి రప్పించటమూ, ఇక్కడున్నవార్ని బయటి యూనియన్ ప్రాంతాలకు వెళ్లగొట్టటమూ, మిగతా ముస్లిమేతరులని ఝడిపించి, బాకులుచూపి, నానాహింసలుపెట్టి లొంగదీసు

కున్నారు.

కొంచెంపల్లి జలెట జాగరూకులో తందానో
ఆయూరంతయు కాల్చివేయుచు ,,
లక్షలఆస్తుల దోచివేయుచు ,,
మానవతులనే అపహరించుచు ,,
యువకులందర్ని జైలునద్రోయుచు ,,
నానాహింసల పెట్టుచునుండిరోయీ
హరి హరి తందానో.

భారతజెండా కనిపడితేనే పీకివేయువారూ
ఆగష్టుపదిహేను నలభైఏడున స్వాతంత్ర్యపర్వాన
ఇట్టికేసులే కొన్ని జరుగగా అడిగనిజామూను
నిజమిది కాదని భారతసర్కారుతో బొంకాడండీ
ఎక్కడజూచినా ఆ ఝండా కనపడగా మతిబోయీ
ఝండాకడితే కఠినశిక్షయని చేసినఫర్మానా
రద్దయిపోయెను కానిదుష్టులే రజాకారూలూ
ఆఫర్మానా లక్ష్యపెట్టక హింసించారండీ
భారతనాణెము చెల్లదంచును తందానో
భూమానాకటి చేసెనిజాము ,,
భారతసర్కారు సంజాయిషడుగగ ,,
బొంకి యాత్రికులకది కాదనియెనోయీ హరిహరి.

ఇట్లాంటి సంఘటనలు వందలకొద్ది జరిగినై.

1. వం:—రోజూ చచ్చేవాడి కెవడేడుస్తాడని మనవారూరుకున్నారా ?

2. వం:—రోజూ చావకుండా ఒకసారే చచ్చేట్టు చేశారు.

కథకుడు:—

అరెరెసర్దార్ హుంకరించెరా జునాగఘనుండీ
మెత్తటిమాటల లొంగదంచును విశ్వసించినారూ
భారతసేనలు తాత్కాలికముగ రప్పించుకున్నారు
శాంతిభద్రితలు నైజాంనెత్తిన బెట్టివేసినారు
ఒక్కయథాతథ పొడంబడిక చేసుకున్నారండీ.

1. వం:—ఇష్ ఎవడిరాజ్యానికి వాణివే అధికారం.

కథకుడు:—అధికారమా ? విను.

తెలుకుపెత్తన మొచ్చినట్టుగా మొలిగెనిజామండీ
రజాకారుల వీరవిహారము పెరిగిపోయెనండీ
రాజ్యములోపల శాంతిఎక్కడా పేరుకైలేదయ్యో.

ఐతే మొదటినుంచియును ప్రజావాణియైన స్టేటుకాంగ్రెసు ఈ హైద్రాబాద్ రాష్ట్రం భారతయూనియన్‌లో చేరితీరవలె ననే చెప్పతూవచ్చింది. భారత ప్రభుత్వంకూడా ఇవే చెబుతూవచ్చింది. ఎందుకయ్యాంటే

పరిసరరాష్ట్రాలన్నియుదీనికె బంధముగలవయ్యా
భాషాసంస్కృతి భౌగోళికముగ వేరేకాదయ్యా
బ్రిటిష్‌వారి కుట్రలఆఖరి రూపమెఇదిఅయ్యా !

యథాతథపు ఒడంబడిక నవంబర్ ఆఖరులో జరిగింది. ఆరు నెల్లకాలంలో అనుకోనన్ని ఘోరాలు జరిగినై.

ప్రతిదానికినీ భారతసర్కార్ ప్రతికూలముగానూ

ఖూనాన్లెన్నో చేయుచుబొంకుచు కాలముగడుపుచునూ
సిడ్నీకాటన్ వంటివ్యాపారుని చేతిలోనుంచుకొని
కోట్లడబ్బునూ లంచాలిస్తూ ఆటలాడువారూ
మారణాయుధాల్ మందుగుండునూ చేరవేసుకొనుచూ
రజాకారులను సైన్యములను అభివృద్ధిచేసి వారు
భారత దేశపు గర్భమునందే బల్లెములైనారూ.

ఇలాంటప్పుడు సాధ్యమైనంతవరకు రక్తపాతంలేకుండా లొంగ దీసుకుందామని విశ్వప్రయత్నంతో

మాటలకుముందూ సంప్రదింపులని తందానో
ఢిల్లీలోపల బొంకుచువచ్చెడి ,,
నైజాంమంత్రి వర్గముతోడ ,,
జూనుఒడంబడికను నామముతో ,,
జేసుకొనుటకై సిద్ధముపడెరా ,,
అప్పటికైనా లాయఖాలీగ్రూప్ ,,
ముజ్లిస్కూదిగి నిరాకరించెరా ,,
పుర్రెతోబుట్టిన బుద్ధెటుబోవునరోయీ హరిహరి.

1. వం:—ఆ ఒడంబడికే ఐతే ఏమానురా !

2. వం:—నీవ్వా నేను ఇప్పుడప్పుడే ఇలా బుర్రకథలు చెప్పలేకపోదుము. భారతప్రభుత్వం దీన్ని లొంగదీసుకునే వరకు చాలాకాలంపట్టేది.

కథకుడు:—

అప్పుడునైజాం రాజరికమ్ము అర్ధమయ్యేనంతా
రజాకారులా రాక్షసకృత్యాల్ కనివినిచూచారా

ఇక భరియింపగ లేమని వెంటనె వార్నింగిచ్చారూ
చెన్నపట్నముకు పండిత నెహ్రూ వచ్చినసమయాన.

అదివరకే స్టేటుకాంగ్రెస్ వారు ఎప్పటికప్పుడు తెల్పినట్టి వివరాలన్ని మనస్సులో వుంచుకుని ఈ నైజాం రణానికి ఒక్క పోలీసు ఆపరేషనే మందని చెప్పాడు.

1. వం:—యుద్ధం చేస్తామన్నారు కాదురా నైజాం సర్కారోళ్ళు.

2. వం:—ఆఁ రోళ్ళే—యుద్ధమేమిట్రా? సాటివాడైతే యుద్ధం—దీనికి సైనిక చర్యలుకూడా కాదు, పోలీసు చర్యలు కావాలన్నాడు ఇంకానయం బాలభటుల చర్యలంటనే ఐపోయేది.

కథకుడు:—ఇంకా చెప్పాలంటే ఈ రజాకార్లూ, లాయఖాలీ ప్రభుత్వం ఎలా సంచరిస్తుండేవారంటే,

మంచిమాటలను జెప్పుచూ సై
భారతసర్కార్ తోడుతా సై
వైరములే లేకుండుచూ సై
యూనియనున గలువుమనీ సై
హితవు జెప్ప వారెల్లరిక్
హతము సేయు చుండినరూ
భళానోయి భాయి.

ఇమ్రోజు పత్రిక నడిపెడివాడగు షోయిబుల్లాఖానూ
ఒక్కనాటితన సంపాదకీయములో నటుతేవాయి
ఆ జాతీయ ముస్లిం యువకుని హత్య జేసినారూ

ఇంకొక ఏడుగురిట్టులె ముస్లింసోదరు లనగానే
వారిపెన్షనుల్ బందేచేసీ నిర్బంధించారూ.

ఇంకా అదేరోజుల్లో శాస్త్ర ఏమున్నా తమ పదవితో సేవ చేద్దామనే వుద్దేశ్యంతో నిజాంప్రభుత్వంలోని మంత్రిపదవు లలో నుండిన ఇద్దరు హిందూమంత్రులగు శ్రీ జి. రామాచారి, మరియు జె. వి. జోషీగారలుకూడా ప్రజలకు జరిగే ఈ అన్యాయాలనుచూసి

విసరా!

ఇక ఈక్రూర నిజాంప్రభుత్వమున మనలేమంచూనూ
వెంటనెతమవారి మంత్రిపదవ్రులను వొదిలివేసినారూ
జే. వి. జోషీ ప్రకటన భారతసర్కార్ జూచిందీ
ఆచార్యుండగు భన్సాలీజీ ఈ దారుణములనూ
శాంచినవాడై నిరశనవ్రతమును పూననెపూనాడూ.

ఇక స్టేటుకాంగ్రెస్ వారు ఎప్పటికప్పుడు తెలిపే సంగతుల వల్లా ఈ నైజాం సమస్య అఖిలభారతి సమస్యగా మారి ౩౦ కోట్ల ప్రజలకునూ అసంతృప్తిని రేకెత్తించింది. వెంటనే పండిత నెహ్రూ నిజాంకు ఈ క్రిందివిధంగా తెలిపాడు.

మా సేనలు మా బొల్లారము రావడానికయ్యే
ఏర్పాట్లన్నియు చేయగవలయును శాంతిని రక్షింపా
రజాకారులా రాక్షసకృత్యాల్ మీరు అణచలేరూ
శాంతిభద్రతలు మా సేనలుఅట నెలకొల్పాగలవు.

కాని దీన్ని నిజాంనవాబు అంగీకరించలేదు. మరొక వారం రోజులు గడచిన్నై. అప్పుడు శ్రీ రాజగోపాలాచారిగారు

కూడా వెలిగాయింద్వారా
ఇప్పటికైనా బుద్ధితెచ్చుకొని మా సేనలబిల్చి
శాంతిభద్రతల నెలకొల్పుటకై త్వరపడుతూ వస్తవమూ
రజాకారులను రద్దేచేసీ ముందును కురిపించా.
దీనికూడా నిజాంనవాబ్ ఆమోదించనేలేదు.

పోలీసు చర్యలు.

నలభై ఎనిమిది సెప్టెంబరు పదమూడవ తేదీన
నైజాంప్రజలా దాస్యవిముక్తికి నాందిసూత్రమయ్యే
అష్టదిక్కులా భారతసేనలు నడువసాగినాయీ
స్టేటుకాంగ్రెస్ వాలంటీర్లతో ప్రవనడుచుచుండా
విజయవాడలో కదలినసైన్యం వడివడిపరుగెత్తి
బొమ్మకల్లునే ఆక్రమించెరా మరియొకదళమపుడే
కోదాడునే కొట్టివేసె రజకారుల నెదిరిస్తూ
షోలాపురము నుండి నడికెడి సైన్యముకదలిందీ
నల్లదుర్గమున రజాకారులను మట్టుపెట్టినాదీ
వైరులుగూడా బలమగు ఘర్షణ చేసినారువినరా
కర్నూల్నుండి వచ్చెడిసైన్యము హాస్పెటనుజేరె
విసనకర్ర వ్యూహమ్మునవచ్చెడి భారతసేనలటా
కొద్దిపాటివే సంఘర్షణలను ఈగలవలెగొడుతూ
నాగపూరము నుండివచ్చెడి సేనలుఆరోజే
బల్హార్షాను స్టేషనునప్పుడె పట్టుకొనేనండీ
ఇది మొదటిరోజు వృత్తాంతము. ఎప్పుడైతే సేనలిలా
చొచ్చుకురావడం మొదలెట్టారో నైజాం సైనికులోనూ

రజాకార్లలోనూ చీలికలైనయ్. అప్పుడు రజాకార్లతో నైజాంసైనికు లేమంటారు ?

ఆజాద్ హైదరాబాదు నినాదము తందానో
మాదరెవతనను మతవైషమ్యము ,,
లూటీ గృహదహనాల మజాలకు ,,
ఢిల్లీబదలా దక్కన్ అనటను ,,
సోదరీమణుల చెరగొను ఫలితము ,,
కన్నులారగా కాంచండోరయ్యో యీ హరిహరి.
రజాకారులను ముందుకు నెట్టి వెనుక జరిగినారూ
భారతసేనకు ఫలహారమువలె దొరుకనెదొరికిందీ
చెట్టుచెట్టునూ పుట్టపుట్టనూ గాలించారండీ
రజాకారులకు నిలువున ప్రాణా లెగిరిపోయెనండీ
"యాఅల్లా హమకూకోయితో బచావురే" అంచూ
ఒకటేపరుగున వెనుకవెనుకకే పారిపోయి నారు
తెలతెల్లారెడి వేళ్ళకు రెండవరోజును ఔధవినరా
దౌలతాబాదను దుర్గము మనసేనలకే వశమయ్యె
ఖమ్మంమెట్టున మనసేనలు నైజామూనెదిరించె
సూర్యాపేటకు దగ్గరదగ్గర జేరుచునుండెనురా
రాజసూరునేచేరి ఉస్మానాబాద్ పట్నంలోనే
బీదరోరుగల్ విమానశాలలు ధ్వంసముచేయబడే
బాంబులవర్షము ఫెళఫెళమ్రోతల దిసలుభయముజెందే,

1, వం:—ఇంతైనా లోపల ఈ రజాకార్లు ఏ ఘోరాలూ చేయలేదురా ?

2. వం:—15వ తారీఖున అదికూడా చేదామను కున్నారుకాని—తరువాత చెబుతానుకాని, ఒక వేళ అలాంటి ఘోరాలే జరిగితే రాష్ట్రంలోవున్న యావత్తు ముస్లిమేతరులను విమానాలద్వారా యూనియన్‌కు చేర్పింపటానికి యత్నాలైవుండె. దీనికోసమై విజయవాడదగ్గర గన్నవరం విమానాశ్రయంలోనే 400 విమానాల నుంచారురా. ఇక మిగతాచోట్లల్లో ఎలావుండెనో యోచించుకో.

మూడవరోజుటి సంగతులన్నీ స్థిరముగానువినరా
ఆడకత్తెరవలె కత్తిరించిరీ ఔరంగాబాదున్
ఖమ్మం దాటి ఓరుగల్లుపైగ నడుచుచుండెసేనా
బీదరుకూడా స్వాధీనమ్మై పోయెను వేగంగా
సూర్యాపేటను దాటివేసెరా శూరతజూపుచునూ.

నాల్గవరోజూ ఈ రంగాల్లోనే వెదకడం, రజాకార్లను పట్టుకోడం, స్వాధీనమైన నగరాలను పునరావాసంగా చేస్తూ సాగుతూండిరి. ఐదవరోజున అనగా 17వ తారీఖున,

షోలాపూరూ విజయవాడల నుండి బైలుదేరూ
సైన్యాలన్ని ఎనభైమైళ్ళ చేరువనుండెనురా

అంతకుక్రితం రాత్రి అనగా 16వ తారీఖువరకు నైజాం సేనాధ్యక్షుడగు ఎ. అద్రూస్‌కు దక్షిణ భారతసేనాయును, ఈ పోలీసుచర్యల వ్యూహం నడిపించే కర్నల్ రాజేంద్రసింహాజీ ఈవిధంగా సందేశం పంపాడు,

ఇప్పటికైనా మా సైన్యంబుల తందానో
వీరపరాక్రమ విధమునుజూచి ,,

మీరజకారుల క్షీణతగాంచి ,,
ఓటమినికనే నొప్పుకొనుచు ,,
నిర్నిబంధముగ లొంగంపోయి ,,
రక్తపాతము మాన్పగవలెనంటేనో హరిహరి.

ఆసం దేశము నైజాంనవ్వాబు చూచినాడు బాబో
లాయఖాలీ మంత్రివర్గమ్మును రప్పించాడండీ
ఏమి చెప్తా రిప్పుడటంచును ప్రశ్నవేసినాడు
లాయఖాలీగ్రూప్ రాజీనామా పెట్టివేసినారూ
నవ్వాబేపరి పాలనమంతా చేతికిదీసుకొని
చేసినదానికి వగచెదననుచును చెప్పంపినాడు
రజాకారులను మీఇష్టముగా బంధించుమన్నాడు
శాంతిభద్రతలు మీరే సంరక్షించండన్నాడు
తానురజ్వీచే కీలుబొమ్మగా మెలిగితినన్నాడు
తనమాటలనే త్రోసిపుచ్చుచు బంధించిరన్నాడు
దయతోనిప్పటికేని తనను క్షమించండన్నాడు
వెంటనె నైజాం సేనలోడిన చిహ్నంబుగాను
తెల్లపతాకము నెత్తినారురా ఎల్లసిపాయీలు
రాజేంద్రసింహుండు వెంటనే రాష్ట్రముకంతటికీ
మేజర్ జనరల్ చౌధరిగారిని రాష్ట్రగవర్నరుగా
నియమించాడు శాంతిభద్రతల నెలకొల్పంగానూ.

భారతసేనలు వచ్చెరా
భాగ్యనగరిని జొచ్చెరా
ఎదురేగి అద్రూసోనిల్చెరా

భీతితో శరణూ జొచ్చెరా
పరిపాలన తన చేతిలో
తీసికొనియె గవర్నరూ.

తాత్కాలికమగు సైనికపాలన సాగుచున్నాదీ
అణువణువునే శోధించుచు రజాకార్లందర్ని
బంధించిరోయ్ సైనికాధికారులు శోధిస్తూను
రాష్ట్రములోనీ పల్లెపల్లెలో మోదములుప్పొంగే
అడుగడుగూనా ఈ సైనికులకు స్వాగతమే వెలసే
రజాకారులూ పీడవిరగడై పోయిందిగానీ
కమ్యూనిష్టుల కార్యముమాత్రము మిగిలియెయున్నాది
అదియునుకొలదీ కాలములోనే అంతమొందునండీ
ముందుభవిష్య త్కార్యక్రమమును బాగుగయోచించీ
ప్రజలపెన్నిధీ సమముగ వెలిసెడి స్టేటుకాంగ్రెసును
అన్నివిధాలా నమ్మి శ్రేయస్సుంచునుమరువకుడి
మిలిటరిపాలన బోవుటతోడనె మీదెప్రభుత్వమురా
ప్రతియువకుడును ఓటిచ్చినట్టి వాడే ప్రతినిధిరా
ఆప్రతినిధులతో కూడినసంఘం ఆలోచించునురా
రాష్ట్రభవిష్య త్తంతయువారె నిర్ణయించెదరురా
ధర్మమున్యాయము శాంతిసౌఖ్యప్రాధాన్యముగావెలయూ
రైతుకూలీప్రజ కష్టాలన్నీ మాయమగునువినరా
హిందూముస్లిం భేదభావములు రూపునకుండవురా
హరిజనాది బాధావృతజాతికి కష్టములుండవురా
నీతినియమముచే పరిపాలన నిత్యముశోభిల్లూ

భారత దేశపు భాగమయ్యెమన రాష్ట్రము వెలయునురా
రామరాజ్యసమ రాష్ట్రంబొప్పి రాజిల్లునుగనరా
బోలోస్వతంత్రత భారత్ కీజై బోలోనెహ్రూకు
బోలోసర్దారు పటేల్ కీజై బోలోఆజాద్ కీ
స్టేటు కాంగ్రెసుకు జయముజయమ్మను స్థిరచిత్తముతో జా
స్వామీరామా నందతీర్థునీ సర్దార్ కేశవునీ
ఆచారీజీ బొమ్మకంటి మొదలగునీనాయకులా
నాయకత్వమున నడిచినమేలగు నంచునునమ్ముమురా!
జాగీర్దారీల్ అసమానత్వము రూపుమాపుటకునై
హరిజనోద్ధరణ దున్నవాసిదే భూమియునగుటకునై
స్టేటుకాంగ్రెసును మరువకున్నచో చేకురునుమేలూ
నమ్మినవానికె ఫలితమునుమిమ్మా నామాటలవినుమోయ్
జయజయ జయజయ జయజయ జయజయ భారతికీజయహో.

కొండా వీరయ్య అండ్ సన్స్ గారి శ్రీభారతీ ముద్రాక్షరశాలయందు
ముద్రింపబడియె, సికింద్రాబాదు.